OG QUEST_2010

Vaartha - 2.2.210.

మంగళవారం 2, ఫిబ్రవరి 2010

వార్త

# శ్రీరామచంద్రా వర్సిటీలో గైనకాలజీ జాతీయ సదస్సు



ప్రొఫెసర్ సావిత్రీ సుబ్రమణ్యంను సత్కరిస్తున్న ఛాన్సలర్ వి.ఆర్.వెంకటాచలం

చెన్నై, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

చెన్నై, పోరూరులో గల శ్రీరామచంద్రా యూనివర్సిటీలో గైనకాలజీకై జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఒక వారం రోజులపాటు జరుగనున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 400 మంది గైనకాలజీ , పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో శ్రీ రామచంద్రా మెడికల్ కాలేజీ గైనకాలజీ విభాగానికి చెందిన ఫస్ట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, విజయా ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ ట్రస్ట్ గైనకాలజీ పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ డైరెక్టర్, ప్రొఫెసర్ సావిత్రీ సుబ్రమణ్యం మాట్లాడుతూ పి.జి.విద్యార్థులు మానవతా దృక్పథంతో సేవలను అందించడం ద్వారాను మంచి సమాచార సంబంధాలు పెంపొందించుకోవడం ద్వారాను వైద్యరంగంలో రాణించగలరని తెలిపారు. ప్రొఫెసర్ ఎ.కురియన్ జోసఫ్ ఓజి క్వెస్ట్ -2010 ను ప్రారంభించి , ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్ఆయు ఛాన్సలర్ వి.ఆర్.వెంకటాచలం అతిథులను సత్కరించారు. ఎస్ఆర్‌యు డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ కె.వి.సోమసుందరం , ఎస్ఆరయు ఒ.జి.ప్రొఫెసర్ డాక్టర్ జయ విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.